

అలీ బీబీకా ఈలావాను
సందర్శించిన హోంశాఖ మంత్రి మహమూద్

## మొహర్రం సంతాప దినాలకు అన్ని ఏర్పాట్లు

### హోంశాఖ మంత్రి మహమూద్ అలీ

చార్మినార్, ఆగస్టు 6 ప్రభాతవార్త : మొహర్రం సంతాప దినాలు సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు కలగ కుండ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. మొహర్రం సంతాప దినాలు సందర్భంగా శనివారం హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ మసీయుల్లాఖాన్‌తో పాటు పలువురు ప్రముఖులు పాతబస్తీ డబీర్‌పుర లోని బీబీకా అలావాను సందర్శించారు. బీబీకా ఆలంకు పూలు దట్టీలు సమర్పించారు. ఈ సందర్భంగా హోంశాఖ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ మొహర్రంను పురస్కరించుకుని ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఎమ్మెల్సీ రియాజుల్ హసన్ ఎఫెంది, మాజీ సెట్విన్ చైర్మన్ మీర్ ఇనాయత్‌అలీ బాక్రీలు పాల్గొన్నారు.



హైదరాబాద్ వార్త

# వానలు తగ్గితేనే..
# హారితహారం



### 8వ విడత హారితహారంకు 1.9 కోట్ల మొక్కలు రెడీ
### 600 నర్సరీలపై అటవీశాఖ పర్యవేక్షణ
### 147 శాతం పెరిగిన గ్రీన్ ఏరియా

హైదరాబాద్‌ఆగస్టు 6 ప్రభాతవార్త : గత నెల రోజులుగా కురుస్తున్న వరుస వర్షాలు ఈ సారి నిర్వ హించే 8వ విడత హరిత హారంకు ఎంతగానో తోడ్పాటునివ్వనుంది. వానలు తగ్గితేనే.. హరిత హారం పనులు ఊపందుకుంటాయని అటవీశాఖ అధికారులు అంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధి లోని వివిధ శాఖల అధికారులు తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో ఒక కోటి 9 లక్షల మొక్కలు నాటేందుకు సన్నద్ధమవుతున్నారు. జిహెచ్ఎంసీ పరిధిలో ఇప్పటికే 600 నర్సరీలలో ఈ మొక్కలను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసింది. రోడ్లు, దేవాలయాలు, ఆట స్థలాలు ఉద్యాన వనాలు, ఇతర బహి రంగ ప్రదేశాలు, రహదారుల మధ్యన ఉండే స్థలంలో ఈ మొక్కలు నాటను న్నారు. అదే సమ యంలో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల సమన్వయంతో ప్రజలకు మొక్కలను పంపిణీ చేయను న్నారు. కాగా వరుస వర్షాలతో పచ్చ దనం సంతరించుకుంటోంది. గత నెల రోజుల నుండి ప్రతిరోజూ ఏదో పూట భారీగా వర్షాలు కురుస్తుండడంతో మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం వెల్లివిరుస్తోంది. దీంతో నగరంలో గ్రీన్ కవర్ ఏరియాగా భారీగా విస్తరించి ఏకంగా 147 శాతం మేరకు పెరిగినట్లు అటవీశాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. గతంలో 32 చదరపు కిలో మీటర్లు మాత్రమే ఉన్న గ్రీన్‌కవర్ ఏరియా ప్రస్తుతం 88 చదరపు కిలోమీటర్లకు చేరింది. తలసరి గ్రీన్ కవర్ సైతం 4.4 చదరపు మీటర్ల నుండి 8.5 చదరపు మీటర్లకు పెరిగింది. తెలంగాణకు హారితహారం కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లో 109 అర్బన్ ఫారెస్ట్ పార్కులను అభివృద్ధి చేయాలన్నది తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని అధికారులు చెబుతు న్నారు. కాగా ఇందులో 59 పార్కుల నిర్మాణం పూర్తయిందని, ఇప్పటికే 39 పార్కులు ప్రజలకు అందుబాటు లోకి రాగా మరో 20 పార్కులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. 50 పార్కుల అభివృద్ధి వివిధ దశలలో ఉన్నాయి. అభివృద్ధి చేస్తున్న అర్బన్ ఫారెస్టు పార్కులు భవిష్యత్తులో ప్రజలకు స్వచ్ఛమైన ఆక్సీజనను అందించే పార్కులుగా రూపుదాల్చనున్నాయి.

**పరిఢవిల్లుతున్న పార్కులు ఉద్యాన వనాలు**

పచ్చదనాన్ని పెంచడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించేందుకు రాష్ట్ర అటవీశాఖ, పురపాలక పట్టణా భివృద్ధిశాఖలు నిరంతరం కృషి చేస్తున్నాయి. స్థానిక స్థానిక సంస్థలలో 10 శాతం నిధులను గ్రీన్ బడ్జెట్ కింద కేటాయించడం కూడా పచ్చదనం పెంపుదలకు తోడ్పాటునిస్తోంది. ప్రభుత్వం వివిధ శాఖల నుండి కేటాయించిన నిధులకు తోడుగా జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ పరిధిలో పెద్ద ఎత్తున నిధులు మొక్కలు నాటడంతో పాటు నర్సరీల ఏర్పాటుకు కూడా ప్రాధాన్యతను ఇస్తున్నారు. ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ మొక్కలు నాటాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ము ఖ్యంగా కాలనీలు, చెరువు గట్లు స్మశానాలు మొదలుకొని ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ మొక్కలు నాటిస్తున్నారు. వీరే కాకుండా హెచ్ఎండిఏ ద్వారా అయితే ప్రధాన రహదారులు, రోడ్డు మధ్యలో మొక్కలు నాటించే కార్యక్రమాన్ని అధికారులు పెద్ద ఎత్తున చేపట్టారు. సర్వీస్ రోడ్లు, రైల్వే కారిడార్లు, ఒఆర్ ఆర్ పరిధిలోని ప్రధాన రహదారి వెంట పెద్ద సంఖ్యలో మొక్కలను నాటి పచ్చదనం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నా రు. కాగా ప్రతి అర్బన్ ఫారెస్టు పార్కు లో మొదటి దశలో చుట్టూ ప్రహరీ, ప్రవేశ ద్వారం, వాకింగ్ పాత్ వ్యూ పాయింట్ ఏర్పాటు చేయిస్తున్నారు. రెండో దశలో గృహిణులు పిల్లలు పార్కులకు వచ్చేలా చిన్న పిల్లల ఆట స్థలం, సైక్లింగ్ ,యోగా షెడ్లు వంటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ అవసరాలకు పోనూ ఇంకా కూడా స్థలం ఉంటే కన్జర్వేషన్ జోన్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఇందులో అట వీ పునరుద్ధరణ కార్యక్రమాలు అలాగే జీవ వైవిధ్యం నీటి వసతి పెంపుదల తదితర కార్యక్రమాలు చేపడుతున్నారు. కన్జర్వేషన్ జోన్‌లో హరిత వనాల పేరుతో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటుతున్నారు. స్థలం నేల స్వభావం, వాతావరణ పరిస్థితులు తదితర అంశాల ఆధారంగా చక్కగా పెరిగే మొక్కలను మాత్రమే నాటుతున్నారు. అర్బన్ ఫారెస్టు పార్కులను గాంధారి వనం, ప్రశాంతి వనం, ఆక్సీజన్ పార్కు శాంతి వనం, ఆయుష్ వనం, పంచతత్వ పార్కు తదితర థీమ్‌లతో అభివృద్ధి చేస్తున్నట్లు అటవీశాఖ ఉన్నతాధికారులు చెబుతున్నా రు. ఇలా పార్కులు, ఉద్యానవనాలతో గ్రేటర్ హైదరాబాద్ మరింత తగా పరిఢవిల్లనుందని అటవీశాఖ చెబుతోంది.

**రాష్ట్ర ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో భాగంగా 160 మల్టీ లేయర్ అవెన్యూ ప్లాంటేషన్‌తో సహా 860 కిలో మీటర్ల మొక్కలు నాటుతుండడాన్ని ఐక్యరాజ్యసమితి గుర్తించిందని, అడవుల పెంపకం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా వాతావరణ సమతుల్యతకు దోహదపడుతుందని యునెస్కో వెల్లడించిందని అధికారులు చెబుతున్నారు.**

**7వ విడతలో 60 శాతం మొక్కలు బతికాయట !!**

7వ విడత హరితహారంలో నాటిన మొక్కల్లో 60 శాతం మొక్కలు బతికాయని అధికారులు చెబుతున్నారు. 2015లో హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 220.7 కోట్ల మొక్కలను నాటారు. ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రూ. 5,591 కోట్ల ను వ్యయం చేసింది. 7వ విడతలో జిహెచ్ఎంసి పరిధిలో 1.02 కోట్ల మొక్కలను నాటగా అందులో 60 శాతం వరకు మొక్కలు బతికాయని అధికారులు చెబుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధికంగా కోటి 4 లక్షల మొక్కలు నాటగా అందులో 40 శాతం మొక్కలే బతికాయని భద్రాద్రి కొత్తగూడెం లాంటి జిల్లాలతో పోలిస్తే గ్రేటర్ హైదరాబాద్ జిల్లాలో నాటిన మొక్కలే ఎక్కువ శాతం బతికాయిన అధికారులు చెబుతున్నారు. 600 నర్సరీల ద్వారా 1.02 కోట్ల మొక్కలు నాటినట్లు చెబుతున్నారు. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా న 2019 నివేదిక ప్రకారం తెలంగాణలో 3.67 శాతం వరకు పచ్చదనం పెరిగిందని చెబుతున్నారు. ఈ కారణంగా గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు పరిసర జిల్లాలలోనూ 109 అర్బన్ ఫారెస్టు పార్కులను అభివృద్ధి చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన విషయాన్ని అధికారులు గుర్తు చేస్తున్నారు. వాటిలో ఇప్పటి వరకు 35 అర్బన్ ఫారెస్ట్ పార్కులు సిద్ధంగా ఉన్నాయని, వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరి నాటికి మరో 56 పార్కులను పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని అధికారులు చెబుతున్నారు.

**బీబీకా ఆలావాను సందర్శించిన తెలంగాణ**
## వైఎస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా

యాకుత్‌పుర, ఆగస్టు 6 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ డబీర్‌పురలో ఉన్న బీబీకా అలావాను శనివారం తెలంగాణ వైఎస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల్ సందర్శించారు. బీబీకా ఆలంకు ఆమె పూలు, దట్టీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి : ప్రకాశ్‌గౌడ్



మణికొండ మున్సిపాలిటీలో నూతన
వాహనంను ప్రారంభిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, ఆగస్టు 6 ప్రభాతవార్త : ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం మణికొండ మున్సిపాలిటీలో రూ.17లక్షల వ్యయంతో కొన్న నూతన వాహనంను చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, కమీషనర్ ఫల్గుణ్ కుమార్‌లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని హైదరాబాద్ నగరానికి ధీటుగా మణికొండ మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకు ప్రణాలికబద్దంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. అంతర్గత రోడ్లు, వీధి దీపాలు, మంచినీటి పైప్‌లైన్‌లు, భూగర్భ డ్రైనేజి వంటి మౌళిక వసతుల కల్పనకు పెద్దపీఠ వేస్తున్నామని వివరించారు. అభివృద్ధి చేయడంలో ఎక్కడ రాజీ పడడం లేదని, కుల,మత,రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని చేతల్లో చేసి చూపిస్తున్నామన్నారు. ఏ సమస్య ఉన్నా వెంటనే స్థానిక కౌన్సిలర్లకు తెలుపాలని, వీలైనంత త్వరగా పరిష్కరిస్తారని తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులంతా సమిష్టి నిర్ణయాలు తీసుకొని మణికొండ మున్సిపాలిటీని వేగంగా అభివృద్ధి చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ ఇండ్లు

**ఇళ్ళను ఇప్పిస్తామని మధ్యవర్తులు,**
**బ్రోకర్లు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దు**
**కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

వివేకానందనగర్‌కాలనీ, ఆగస్టు 6, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్రూం ఇళ్ళ నిర్మాణ పథకం అర్హులైన లబ్ధిదారులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పారదర్శకమైన ప్రక్రియ ద్వారా అప్పగించడం జరుగుతుందని కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. డబుల్ బెడ్‌రూమ్‌లను ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తూ మోసానికి పాల్పడుతున్న విషయం దృష్టికి రావడంతో శనివారం కూకట్‌పల్లి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్, మున్సిపల్ శాఖమంత్రి కెటిఆర్ సహాయ సహకారాలతో హైదరాబాద్ మహానగరం పరిధిలోని ఇళ్ళులేని నిరుపేదల కోసం సుమారు ఒక లక్షా డబుల్ బెడ్రూం ఇళ్ళను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రాంతాల్లో నిర్మిం చడం జరిగిం దన్నారు. ఇందులో భాగంగా కూకట్‌పల్లి నియోజ కవర్గం పరిధిలోని సొంతిళ్ళు లేని నిరుపేదల కోసం 4400 ఇళ్ళను ప్రభుత్వం కేటాయించడం జరిగిందని ఇట్టి ఇళ్ళను లబ్ధిదారులకు అప్పగించేందుకు ప్రభుత్వ అధికారులు అర్హులైన వారిని ఎంపిక చేసే ప్రక్రియను మొదలుపెట్టార న్నారు. ముందుగా డబుల్ బెడ్రూం ఇళ్ళ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరి అర్హతను ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలోకి వచ్చి నేరుగా పరిశీలించడం జరుగుతుందని అట్టి సమ యంలో దరఖాస్తుదారులు చూపించిన అర్హత ధృవీకరణ పత్రాలను అధికారులకు చూపించి సహకరించాల్సిందిగా కోరుతున్నామ న్నారు. దరఖాస్తుదారులు చూపించిన అర్హత ధృవీకరణ పత్రాలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ఇళ్ళులేని నిరుపేదలకు అధికారులు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

# సిటీలో సిగరేట్ దందా

### విదేశీ, ఈ సిగరేట్లు గుప్పుమంటున్న వైనం
### ఢిల్లీ, ముంబై కేంద్రంగా రైల్వే కార్గోల ద్వారా నగరానికి
### నిఘా ముమ్మరం చేసిన నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు



హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త: సిగరేట్ చుట్టూ ఇప్పుడు రూ.వందల కోట్ల వ్యాపారం జరుగుతుంది. విదేశాల్లో తయారైన కొన్ని బ్రాండ్లను ఢిల్లీమీదుగా గుట్టుగా నగరానికి తీసుకువచ్చి విక్రయిస్తు న్నారు. వ్యవస్థీకృతంగా సాగుతున్న ఈస్మగ్లింగ్ దందా లాక్‌డౌన్ అనంతరం విపరీతంగా పెరిగినట్లు అనుమానిస్తున్నారు. దీంతో రంగంలోకి దిగిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు నగర వ్యాప్తంగా నిఘా ముమ్మరం చేశారు. ఈనేపథ్యంలోనే గతరెండు మూడు రోజుల్లో వివిధ ప్రాంతాల్లో లక్షల విలువైన సిగరేట్లు స్వాధీనం చేసుకుంటు న్నారు. మొన్న శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా విదేశీ సిగరేట్లు పట్టుబడ్డాయి. అక్రమంగా తరలిస్తున్న ఆరుగురిని కష్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 22,600 విదేశీ సిగరేట్లతోపాటు 940 ఈసిగరేట్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.11.66 లక్షలు ఉంటాయని అధికారులు అంచనా వేశారు.

**పంజాగుట్టలో 15లక్షల విలువైన ఈసిగరేట్లు పట్టివేత**

నిషేదిత ఈసిగరేట్లను కొనుగోలు చేసిన ఓవ్యక్తితోపాటు విక్రయిస్తున్న మరో ఇద్దరిని పంజాగుట్ట పోలీసులు గురువారంఅరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పంజాగుట్ట కుమ్మర బస్తీలో నికోటిక్ కలిగిన ఈసిగరేట్లు విక్రయిస్తున్నట్లు పంజాగుట్ట ఎస్సై అరుణ్‌కుమార్‌కు టాస్క్‌ఫోర్స్ పోలీసుల ద్వారా సమాచారం అందింది. దీంతో తన సిబ్బందితో అక్కడికి వెళ్ళిన అరుణ్‌కుమార్ తనిఖీలు నిర్వహించగా నిషేదిత ఈసిగరేట్లు ధీరజ్‌యాదవ్ అనే వ్యకనఇత కొనుగోలు చేస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అదే ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న గౌరవ్‌చద్‌దేవ్, ప్రేమ్ అగర్వాల్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా ఈసిగరేట్లను విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారు. దీంతో వారి వద్ద నుంచి 822 స్వాధీనం చేసుకున్నారు. తమకు ముంబైకి చెందిన కమ్‌రుల్ విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**తయారీ మొత్తం ఆయా దేశాల్లోనే..** హైదరాబాద్ నగరానికి అక్రమ రవాణా అవుతున్న సిగరేట్లలో కొన్ని బ్రాండ్లే ఎక్కువగా ఉన్నట్లు టాస్క్‌ఫోర్స్ గుర్తించింది. సాధారణ సిగరేట్లకు భిన్నమై ఫ్లేవర్ కలిగి ఉండే డజరమ్ బ్లాక్, గుడాన్ గరమ్, మాల్‌బరో, డన్‌హిల్, ఎస్సా, విన్, ప్యారిస్ బ్రాండ్లకు చెందిన సిగరేట్లు వివిధ రూపాల్లో వస్తున్నట్లు గుర్తించింది. ఇవి తయారు వున్నది ఇండోనేషియా, చైనా, మలేషియా, స్విట్జర్లాండ్, సౌత్ కొరియాల్లో అయినప్పటికీ అక్కడ నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకోవట్లేదు. దుబాయ్ మీదుగానే ఢిల్లీ, ముంబై, చెన్నైలకు చేరి అట్నుంచి సిటీకి వస్తున్నట్లు అధికారులు చెప్తున్నారు.

**ఓసారి ఓడలు.. మరోసారి విమానాలు**

సిటికి సిరగేట్ల అక్రమ రవాణాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న నగరానికి చెందిన ఓముఠాపై గతంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులు డేగా కనున్నవేశారు. ఈగ్యాండ్ ఓసారి విదేశీ సిగరేట్లను సముద్ర మార్గంలో కంటైనర్ల ద్వారా తీసుకువచ్చింది. మూసాపేట్‌లో ఉన్న డిపోకు చేరుకోవడంతో ఉప్పందిన డిఆర్ఐ అధికారులు దాడి చేసి 7.5కోట్ల విలువైన రెండు కంటైనర్లను పట్టుకుని నిందితుల్ని అరెస్ట్ చేశారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

**బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు**



ఘర్‌ఘర్ తిరంగా అభియాన్ పోస్టర్‌ను
ఆవిష్కరిస్తున్న బిజెపి నేత డాక్టర్ ఎన్.గౌతంరావు

హైదరాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త : స్వాతంత్ర్య అమృత మహోత్సవాల్లో భాగంగా ఈనెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రతీ ఇంటిపై జాతీ య జెండాను ఎగుర వేయాలని బిజెపి హైదరాబాద్ సెంట్ర ల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు పిలుపు నిచ్చారు. శనివారం బర్క త్‌పురలోని బిజెపి నగర కార్యాలయంలో ఘర్‌ఘర్ తిరంగా అభియాన్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌతంరావు మాట్లాడారు. ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, యువతీయువకులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొనేలా విద్యాసంస్థలు సహకరిం చాలని కోరారు. ప్రతీ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరుతూ ప్రజ ల్లో చైతన్యం కల్పించేందుకు ఈనెల 12వ తేదీ వరకు యువమోర్చా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీలు నిర్వహిస్తామని చెప్పారు. ఇందులో భాగంగా ముందుగా అంబర్ పేట నియోజకవర్గం పరిధిలోని ఐదు డివిజన్లలో బైక్ ర్యాలీ నిర్వహిస్తామని.. ఆదివారం ఉదయం నగర బిజెపి కార్యాలయం నుండి ఈ బైక్ ర్యాలీ ప్రారం భిస్తామని గౌతంరావు చెప్పారు. ఈ సమావేశంలో బిజెపి సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అనంతలక్ష్మీ, పార్టీ నాయ కులు కేశబోయిన శ్రీధర్, బుచ్చిరెడ్డి, సందిప్, చిట్టి శ్రీధర్ పాల్గొన్నారు.

## ముగ్ధమనోహారం కూచిపూడి నృత్యప్రదర్శన



రవీంద్రభారతి, ఆగస్టు 6 ప్రభాతవార్త : స్కూల్ ఆఫ్ భరతనాట్యం, కూచిపూడి మైత్రీ నాట్యా లయ ఆధ్వర్యంలో ప్రముఖ నాట్య గురువు షిర్నికాంత్ కుమార్తె, శిష్యురాలు సిధ్య అరెకపూడి కూచిపూడి సోలో నృత్యప్రదర్శన ఎంతో నవరసభరితంగా నృత్యసౌరభాలను వెదజల్లుతూ ముగ్ధమనోహారంగా సాగింది. ముందుగా సిధ్య తన కూచిపూడి సోలో నృత్యప్రదర్శనను రాగమాలికరాగం ఆదితాళంలో పూర్వ రంగం అంశంతో ప్రారంభించి, జతిస్వరం, రాగమాలికరాగం ఆదితాళంలో రామాయణశబ్దం, తరం గం, స్వరకర్త దేవులపల్లి కృష్ణశాస్త్రి రామప్రియరాగం ఆదితాళంలో కొలువైతివా రంగసాయి, బేగ్‌రాగం రూపకతాళంలో జావళి, చారుకేశిరాగం ఆదితాళంలో దేవిస్తుతి, డా. మంగళంపల్లి బాలమురళీకృష్ణ స్వరపర్చిన తిల్లానా, చివరిగా మంగళంతో తన నృత్యవైభవాన్ని చాటుకొని విచ్చేసిన అశేష సంగీత నృత్యప్రి యులు, ఔత్సాహిక ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. గురువు షిర్నికాంత్ నట్టువాంగం, చంద్రరావు గాత్రం, శ్రీధరాచార్య మృదంగం, అనిల్‌కుమార్ వయోలిన్, ఎస్.రమణ వేణువులతో అద్భుత వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన ప్రముఖులను నాట్యగురువు షిర్నికాంత్‌ను, ఆమె కుమార్తె, శిష్యురాలు సిధ్యను ఎంతగానో అభినందించి ఘనంగా సత్కరించారు.

## రూ.5 లక్షల విలువ చేసే గంజాయి స్వాధీనం



గంజాయి తరిస్తున్న కారును స్వాధీనం
చేసుకున్న మారేడ్‌పల్లి పోలీసులు

కంటోన్మెంట్, ఆగస్టు 6 ప్రభాతవార్త: ఇన్నోవా కారులో రూ.5 లక్షల విలువ చేసే గంజాయిని తరలిస్తున్న ఓ కారును మారేడ్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు తనిఖీ చేసి బేగం పేట్ పోలీసులకు అప్పగిం చారు. మారేడ్‌పల్లి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ సి.హెచ్. యాదేందర్, ఎస్ఐ రాంచందర్ నాయక్‌లు తెలిపిన వివరాల ప్రకారం శనివారం మధ్యాహ్నం బాలంరాయి చౌరస్తాలో మారేడ్‌పల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ యాదెందర్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా కె.ఏ.16 ఎం 3738 నెంబర్ గల ఇన్నోవా కారులో గోనె సంచి బ్యాగ్‌లో రూ.5 లక్షల విలువ చేసే గంజాయిని తరలిస్తుండగా శనివారం మధ్యాహ్నం బాలంరాయి చౌరస్తాలో వాహ నాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా గంజాయి తరలిస్తున్న కారును తని ఖీ చేయగా 24 గుట్కా గన్నీ బ్యాగ్‌లను తరిస్తున్న కారు డ్రైవర్ శివకుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బేగంపేట్ ఎస్ఐ సాయికుమార్‌కు అప్పగించారు. పోలీసులు గంజాయి తరలిస్తున్న కారును, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని బేగంపేట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు ట్రాఫిక్ సిఐ యాదెందర్ తెలిపారు.

## సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

సంజీవరెడ్డి నగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త : సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఇన్స్‌పెక్టర్ ముత్తుయాదవ్ ఆధ్వర్యంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ శతజయంతి సందర్భంగా ఘనంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్‌పెక్టర్ మురళిగౌడ్, పైడి నాయుడు, గోపాలకృష్ణ, కానిస్టేబుల్స్ అంజి, మహిళ సిబ్బంది తదితరులు పాల్గొని జోహార్ జయశంకర్ సార్ అంటూ ఘన నివాళులు అర్పించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి బిజెపి నిరంతరం కృషి చేస్తుంది

అడ్డగుట్ట, ఆగస్టు 6 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి బిజెపి ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని మహంకాలి జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్యాంసుందర్ గౌడ్ తెలిపారు. శనివారం అడ్డగుట్ట డివిజన్‌లోని తుకారాంగేట్ మాన్‌గరోడి బస్తీలో ఆయన పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సి.హెచ్.కన్నాభిరామ్, అంబాల మహేశ్, జి.హంసరాజ్,నాగిపూరిరాజు గౌడ్, అర్.నంద్ తదితరులు పాల్గొన్నారు.



## హిమాయత్‌నగర్‌లో ఇంటింటికి జాతీయ జెండా ఆవిష్కరణ

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** అజాదికా అమృత్ మహోత్సవాన్ని పురస్కరించుకుని హిమాయతనగర్ డివిజన్‌లోని ప్రజలలో దేశభక్తిని పెంపొందించడానికి బిజెపి రాష్ట్ర నాయకుడు జి. రామన్‌గౌడ్ నేతృత్వంలోని కార్యకర్తలు ఇంటింటికి జాతీయ జెండాలను ఎగరవేశారు. డివిజన్ లోని మల్లికార్జుననగర్‌లోని సుమారు 50 ఇళ్ళ పైన కార్యకర్తలు జాతీయ జెండాలను ఎగరవేసి ఈ నెల 10వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరిగే మహోత్సవాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు ప్రాణాలను అర్పించారని వారి బలిదానాలు, పోరాటాలు ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం వచ్చిందిని, స్వాతంత్ర్య వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో జరుగుతున్న అజాది అమృత్ మహోత్సవాలలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిమాయత్‌నగర్ డివిజన్ బిజెపి నాయకులు, కార్యకర్తలతోపాటు యువ కులు కొండసాయి, కిష్టయ్య, ధన్‌రాజ్, ఉదయ్, అషిషా, రాజీవ్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.


త్రివర్ణ పతకాన్ని చేబూని యువతలో దేశభక్తిని పెంపొందిస్తున్న రామన్‌గౌడ్

## కేసిఆర్ పథకాలు దేశంలో ఆదర్శంగా నిలిచాయి

**కంటోన్మెంట్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** తెలంగాణలో ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. శనివారం బోయిన్‌పల్లి సౌజన్య కాలనీలోని టిఆర్ఎస్ కార్యాలయంలో కంటోన్మెంట్ 5వ వార్డుకు చెందిన కాకగూడ, బాలాజీ నగర్‌కు చెందిన మహేశ్‌కు 17 వేల 500, పాసెం రవికి 31 వేల, మహాత్మగాంధీ నగర్‌కు చెందిన సంధ్యకు రూ.30 వేలు మంజూరైన సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను రాజశేఖర్‌రెడ్డి, 5వ వార్డుకు చెందిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పెద్దాల నర్సింహ్మా యాదవ్‌ల చేతుల మీదుగా అందజేశారు.


చెక్కు అందజేస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

## పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం : దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** పరిసరాల పరిశుభ్రతే లక్ష్యమని గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గోల్నాక డివిజన్‌లోని శాంతినగర్ న్యూబ్రిడ్జి వద్ద నాలలో చెత్తా చెదారం నిండిపోయి డ్రైనేజీ సమస్య ఏర్పడుతుందని, స్థానిక ప్రజలు ఆనేక ఇబ్బందులకు గురువుతున్నట్టు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్థానికులు గోల్నాక డివిజన్ కార్పోరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్ గౌడ్‌కు విన్నవించుకున్నారు. దీంతో ఆమె శనివారం సంబంధిత సిబ్బందిని పిలిపించి జెసిబి ద్వారా చెత్తా చెదారాన్ని తొలగింప జేయాలని ఆదేశించారు. అధికారులు చెత్తను తొలగించడంతో బస్తీ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. దుర్వాసన పోవడంతో ప్రజలు ప్రశాంతంగా హాయగా ఉండిపోయారు. జెసిపి పనులను దగ్గరుండి దూసరి శ్రీనివాస్‌గౌడ్ పర్యవేక్షించారు.


పనులు పర్యవేక్షిస్తున్న దూసరి శ్రీనివాస్‌గౌడ్

## సమస్యల పరిష్కారమే లక్ష్యం : కార్పొరేటర్ సామలహేమ

**సికింద్రాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామలహేమ తెలిపారు. డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు డివిజన్‌లోని షాబాద్‌గూడ ప్రాంతంలో పర్యటించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ తరచుగా డ్రైనేజీ సమస్యలు వస్తున్నాయని, రోడ్లపై మురికినీరు పారుతుండడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యలను అధికారులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అధికారులను కూడా వెంట ఉండడంతో సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించడంలో సఫలమవుతున్నామని అన్నారు. నిధులు అవసరమైన పక్షంలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సహకారంతో మంజూరు చేయించుకుంటున్నట్లు సామలహేమ తెలిపారు. ఈ కార్యాక్రమంలో జలమండలి ఏఈ నవ్య, టీఆర్ఎస్ నాయకులు శైలేందర్, అశోక్ ఇతర నేతలు పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న సామలహేమ

## జాతీయ లోక్‌అదాలత్‌పై జడ్జి పాపిరెడ్డి జ్యుడీషియల్ ఆఫీసర్లతో సమావేశం

**నాంపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి పాపిరెడ్డి, మొదటి అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కుశ, మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైశ్వాల్‌లు ఆగస్టు 13న జరుగబోయే జాతీయ లోక్‌అదాలత్‌పై ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, మనోరంజన్ కోర్టు కాంప్లెక్స్‌లో మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు కాంప్లెక్స్‌లో జ్యుడీషియల్ ఆఫీసర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి పాపిరెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 13న జరుగబోయే జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని కోరుతూ ఎన్ ఐ యాక్ట్, డొమెస్టిక్ వాయిలెన్స్ కేసుల గురించి చర్చించారు. అధిక సంఖ్యలో కేసులు డిస్పోజ్ చేయాలని, పెండెన్సీ తగ్గించుకోవడానికి లోక్‌అదాలత్‌ను చాలా ఉపయోగపడుతుందని, ప్రతీఒక్క ఆఫీసర్ అధికసంఖ్యలో కేసులను డిస్పోజ్ చేయాలని సూచించారు. తమతమ కోర్టు పరిధిలో ఉన్న పోలీసు స్టేషన్ల వారితో సమావేశాలు నిర్వహించి, తగిన ఆదేశాలు జారీచేయాలని సూచించారు. కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు రాజీ చేసుకోదగిన వీలైనన్ని కేసులను పోలీసు వారు డిస్పోజ్ చేసేలా చూడాలని చెప్పారు. అలాగే వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొని వాటికి పరిష్కారాలు సూచించారు.


జ్యుడీషియల్ ఆఫీసర్లతో చర్చిస్తున్న జడ్జిలు పాపిరెడ్డి, కుశ, రాధిక జైశ్వాల్‌లు

## ఆదివాసీ గిరిజన వ్యతిరేక సవరణలను ఉపసంహరించుకోవాలి

### - సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ

**ధర్నాచౌక్, ఆగస్ట్ 6, ప్రభాతవార్త :** ఆదివాసీ గిరిజన వ్యతిరేక సవరణలను ఉపసంహరించుకోవాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లి ఎస్వీకే లో అటవీ హక్కుల చట్టాలకు నియమాలను చేస్తూ జూన్ 28 న చేసిన చేసిన సవరణలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేసిన ఆదివాసీ గిరిజన వ్యతిరేక సవరణలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. రాబోవు కాలంలో కలసి రాగల అన్ని పార్టీలతో, సంఘాలతో విస్తృత స్థాయి కార్యాచరణను తీసుకోవాలని తీర్మానించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ తహసీల్దార్, మానవహక్కుల వేదిక నాయకులు, న్యాయవాది బాల్‌రాజ్, సీఎల్‌సీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, కార్యదర్శి నారాయణరావు, న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.గోవర్ధన్, ఐఎఫ్‌టియూ రాష్ట్ర కార్యదర్శి జి.అనూరాధ, పీఓడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం.సరళ, పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నాగరాజు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైన శ్రావణమాసంలో ప్రతిరోజు పండుగే

**చిక్కడపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైన శ్రావణమాసంలో ప్రతి రోజు పండుగలేనని వక్తలు పేర్కొన్నారు. ఈ మాసం సకల దేవతలకు ఇష్టమైందని, కళియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి జన్మనక్షత్రం కూడా శ్రవ ణం కావడం విశేషమని, శ్రావణమాసంలో భాగంగా శనివారం చిక్కడపల్లిలోని వైష్ణవులు, బ్రాహ్మణుల గృహాల్లో స్వచ్చమైన నెయ్యితో జ్యోతిని ఏర్పాటు చేయ దం ఆనవాయితీని ఈ ఏడు కూడా నిర్వహిం చారు. శ్రీ వేంకటేశ్వరస్వామివారిని భక్తిశ్రద్ధలతో వేడుకుంటూ స్వచ్చమైన నెయ్యితో ఏర్పాటుచేసి జ్యోతి ని పెద్దఎత్తు న భక్తులు దర్శించుకున్నారు. లోకకళ్యాణార్థం ఏర్పాటు ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు.

## జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి


నివాళులర్పిస్తున్న టిఆర్ఎస్ నేత జక్కుల మహేశ్వర్‌రెడ్డి తదితరులు


నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తదితరులు

**కంటోన్మెంట్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరు స్పూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడువాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని శనివారం కంటోన్మెంట్ 1వ వార్డు జయ నగర్‌లోని జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చేసిన త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓంప్రకాశ్ యాదవ్, శ్రీనివాస్ ముదిరాజ్, రాఖేష్, చారి పాల్గొన్నారు.

**అడ్డగుట్ట :** జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరు స్పూర్తిగా తీసుకోవాలని మోండా డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. జయశంకర్ జయంతిని పురస్కరించుకొని అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వేడుకలకు ఆమె ముఖ్య అతిధిగా హాజరై ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు నక్క మధు, శ్రీనివాస్ గౌడ్, పొన్నాల రాజు, పెండెం మనోహర్, సత్తయ్య గౌడ్, వసంత, అమర్, ప్రవీణ్, మల్లేశ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

**హైదరాబాద్ :** తెలంగాణ జాతికి ఒక యుగకర్తగా జయశంకర్‌కు ముందు, జయశంకర్ తర్వాత అనే నూతన చరిత్ర సృష్టికర్తగా నిలిచిన మహనీయుడని ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ దేవిప్రసాద్ అన్నారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో స్వర్గీయ డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ సార్, ప్రముఖ సాహితీవేత్త రావిశాస్త్రి జయంతి సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హాస్యావధాని శంకరనారాయణ, విమల సాహితి సమితి అధినేత జల్ది విద్యాదరరావు, గానసభ సంయుక్త కార్యదర్శి తాళ్ళపల్లిచక్రపాణి, గానసభ పాలకమండలి సభ్యురాలు గుండవరపు గీతాదేవి, బ్రాహ్మణ ఐక్యవేదిక కార్యదర్శి భమిడి ఉష పాల్గొన్నారు.

**అబిడ్స్ :** అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ సిద్దాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్‌సారు జయంతి ఉత్సవాలు జనసమితి విద్యార్థి సంఘం అధ్యక్షులు నకిరే కంటి నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపం వద్ద జిహెచ్‌ఎంసి కార్మికులతో కలిసి కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జనసమితి నాయకులు శ్రీనులక్ష్మినారాయణ, నవీన్, రమేష్, ప్రేమ్ జిహెచ్‌ఎంసి కార్మికులు పాల్గొన్నారు.

**బేగంబజార్ :** తెలంగాణ సిద్దాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్‌సారు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్, ప్రదీప్‌కుమార్ అగర్వాల్ నివాళ్లు అర్పించారు.

**అఫ్జల్‌గంజ్ :** తెలంగాణ రాష్ట్ర అవశ్యకతపై ప్రపంచానికి ఎలుగెత్తిచాటిన ధీరోత్తమ నాయకుడు ఆచార్య జయశంకరని హైదరాబాద్ జిల్లా టిఎన్ జిఓ అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్ హుస్సేన్ కొనియాడారు. ఆచార్య జయశంకర్ సారు జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని జి ల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ముజీబ్‌హుస్సేన్ ఉద్యోగులతో కలిసి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, కె.శ్రీనివాస్, సభ్యులు వైధిక్‌శాస్త్రి, శంకర్, గీతా సింగ్, ఎం.డి.వహిద్, ముస్తా ఫాషరీఫ్, అయోధ్య, మహేందర్, శ్రీధర్‌నాయుడు, ముఖీమ్ ఖురేషీ, కుత్బీదుద్దీన్ పాల్గొన్నారు.


నివాళులు అర్పిస్తున్న దేవిప్రసాద్

**ధర్నాచౌక్ :** తెలంగాణ జన హృదయాలలో ఎల్లప్పటికీ నిలిచి ఉండే నేత ప్రొఫెసర్ జయశంకర్ అని తెంగాణ పంచాయితీరాజ్ ట్రిబ్యునల్ సభ్యులు పులిగారి గోవర్ధన్‌రెడ్డి, ఫుడ్ కమీషన్ సభ్యులు కొంతం గోవర్ధన్‌రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ న్యా యవాదులు పానుగంటి అరుణ్‌కుమార్, హైకోర్టు మాజీ సెక్రటరీ జనార్ధన్‌గౌడ్, ఇందిరారెడ్డి, ముత్యం చారి, ఉపేందర్, రామ్మోహన్ పాల్గొన్నారు.

**చిక్కడపల్లి :** తెలంగాణ సిద్దాంకర్త ప్రొఫెసర్ కె.జయశంకర్ ఇంటర్ విద్యార్థి దశ నుంచి ఉద్యమాన్ని ప్రారంభించి ఐదు దశాబ్దాలకుపైగా మడప తిప్పని పోరాటయుధుడని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ ప్రధాన రహదారిలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి కార్యక్రమం పార్టీ నేత ఆకుల శ్రీనివాస్, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువనేత ముఠాజయసింహా, సీనియర్ నేత ముఠానరేశ్, డివిజన్ పార్టీ నేతలు పోతుల శ్రీకాంత్, గుండు జగదీశ్, పిఎస్.శ్రీనివాస్, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, ఎస్టీ.ప్రేమ్, రవిశంకర్‌గుప్త, జి.పరుశురామ్, ముచ్చకుర్తి ప్రభాకర్, పున్న సత్య నారాయణ, హనుమంతు, మారిశెట్టి నర్సింగరావు, ఎం.వి.అశోక్‌కుమార్, తుడుం లక్ష్మి, జైయువసేన అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, జి.వెంకటేశ్ పాల్గొన్నారు.


నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్


జయంతి సందర్భంగా కేక్ కట్‌చేస్తున్న జనసమితి విద్యార్థి సంఘం నాయకులు


నివాళ్లు అర్పిస్తున్న సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్


చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

## విద్యార్థులు పట్టుదలతో తమ కెరీర్‌ను ప్లాన్ చేసుకోవాలి

### ఉస్మానియా యూనివర్సిటీ ఐఅండ్‌ఎసి డైరెక్టర్ సి.శ్రీనివాసులు

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** విద్యార్థులు పట్టుదలతో తమ కెరీర్‌ను ప్లాన్ చేసుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ ఐఅండ్‌ఎసి డైరెక్టర్, పిఆర్ఓ సి.శ్రీనివాసులు అన్నారు. ఈమేరకు శనివారం నారాయణగూడలో అవంతి పిజి కళాశాల ముసారాం బాగ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వీడుకోలు వేడుకను నిర్వహించారు. దీనికి శ్రీనివాసులు ముఖ్యఅతిధులుగా హాజరుకాగా బ్రాంచ్ హెడ్ స్పర్శ మహేంద్ర, ప్రిన్సిపల్ అప్పారావు తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు పూర్తి అంకితభావం కలిగి ఉండి కెరీర్‌ను ప్రణాళిక బద్ధంగా ఎంచుకోవాలన్నారు. బ్రాంచ్ హెడ్ స్పర్శ మహేందర్ మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలో ఉండాల్సిన మెళకువల గురించి వివరించారు. ఈ సందర్భంగా పిజి, ఎంబిఏ,ఎంసిఏ విద్యార్థులు సీనియర్లు, జూనియర్లు కలిసి సాసంృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఎంబిఏ హెచ్ఓడి డా.కె రేణుక, ఎంసిఏ హెచ్ ఓడి నవీన్‌చంద్ర, కళాశాల ఇంచార్జ్ మోహన్‌రావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాసులు, స్పర్శ మహేందర్, ప్రిన్సిపల్ అప్పారావు

## న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి

### - ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ఇటీవల న్యాయవాదులపై దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఎక్కువగా దాడులు, బెదిరింపులకు గురవుతున్నాయని కావున న్యాయవాదుల రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తేవాలని ఇండియన్ లీగల్‌ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ యూనిట్ డిమాండ్ చేసింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఐఎల్‌పిఏ రాష్ట్ర అధ్యక్షులు పొన్నం విజయ దేవరాజ్‌గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.రఘునాథ్, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు సునీల్‌గౌడ్‌లు ముఖ్య అతిధులుగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ లేకపోవడంతో తమ ప్రాణాలకు భయపడి సున్నితమైన,సంచలనాత్మక కేసులను తీసుకోకుండా ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ముఖ్యంగా గుజరాత్‌లో దేవీజీ మహేశ్వరి, వరంగల్ న్యాయవాది మల్లారెడ్డి, కరీంనగర్‌లో వామన్‌రావు దంపతుల హత్య తర్వాత న్యాయవాదులు తీవ్రంగా భయడపేపరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుత దృష్టాంతంలో భారతదేశంలో న్యాయవాదుల కోసం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ లేదని వివిధ సందర్భాల్లో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, బార్ అసోసియేషన్లు, న్యాయవాదుల రక్షణకోసం చట్టాన్ని తేవాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలను అభ్యర్తించాయని కానీ వారి నుంచి సానుకూల స్పందన రావడం లేదన్నారు. కావున ప్రభుత్వాలు స్పందించి ప్రాక్టిస్ చేస్తున్న న్యాయవాదుల రక్షణ కోసం ,హింసాత్మక దాడులను అరికట్టడానికి కఠినమైన చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర న్యాయశాఖలను డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈసమావేశంలో ఐఎల్‌పిఏ ప్రధాన కార్యదర్శి ఎస్.జె సామ్సన్, ఉపాధ్యక్షులు గురుదాస్, వెంకట్‌రెడ్డి, మోజస్, లక్ష్మీదేవి, సురేష్, భాస్కర్, బిక్షమయ్య, లావణ్య, వాసు, శిల్ప తదితరులు హాజరయ్యారు.


మాట్లాడుతున్న రఘునాథ్, విజయదేవరాజ్‌గౌడ్

## కంటోన్మెంట్ బోర్డును జిహెచ్‌ఎంసీలో విలీనం చేస్తేనే అభివృద్ధి చెందుతుంది

**కంటోన్మెంట్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డును జిహెచ్‌ఎంసీలో విలీనం చేస్తేనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కంటోన్మెంట్ బోర్డు వికాస్ మంచ్ అధ్యక్షులు గడ్డం ఏబేలు, ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్ బాబులు తెలిపారు. శనివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ సమీపంలో లీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రథమ వార్షికోత్సవ వేడుకలు బారీ ఎత్తున నిర్వహించారు. కంటోన్మెంట్ వికాస్ మంచ్ అధ్యక్షుడు గడ్డం ఏబేలు,ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్ బాబుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు కంటోన్మెంట్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మచ్చెందర్ రావ్, వివిధ పార్టీల నాయకులు డి.బి.దేవేందర్ (దేవుడు), 7వ వార్డు టిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నాగినేని సరిత, టిఆర్ఎస్ ఉద్యమ నాయకులు ప్రభుగుప్త, గిరి,ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికపరిమళాలను గుభాళించిన గోదాకళ్యాణం నృత్యరూపకం


కళాకారులతో శ్రీదేవి, సబిత, పసుమర్తి, బాలత్రిపురసుందరి, తదితరులు

**రవీంద్రభారతి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో శ్రీరాధిక సంగీత నృత్య అకాడమీ 25 వసంతాల రజతోత్సవ సంబరాలను పురస్కరించుకొని శనివారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో అకాడమీ పూర్వ, ప్రస్తుత విద్యార్థులచే ఆముక్తమాల్యద (గోదాకళ్యాణం) నృత్యరూపకం, కూచిపూడి నృత్యప్రదర్శనలు ఆధ్యాత్మిక పరిమళాలను గుభాళింపజేశాయి. డా. కామేశ్వరరావు రచన, సంగీతం-గాత్రం డిఎస్‌వి.శాస్త్రి, హేమమాలిని చావలి, రమణీసిద్ధిల నృత్యదర్శకత్వంలో భక్తి, వాత్సల్యం, ప్రేమ ఇలా నవరసాలతో హేమమాలినితో కలిసి రమణీసిద్ది అత్యంత అద్భుతంగా ఈ నృత్యరూపకాన్ని తీర్చిదిద్దారు. విష్ణుచిత్తుడుగా రమణీసిద్ధి, గోదాదేవిగా సునయన, విష్ణుమూర్తిగా శ్రీనిత, లక్ష్మీదేవిగా తేజస్విని శిశుగోదాదేవిగా మనస్వి, బాలగోదాదేవి శృతకీర్తి పాత్రోచితంగా అభినయించి అశేషంగా హాజరైన ప్రేక్షకులను భక్తిపారవశ్యంతో ఆధ్యాత్మికలోకంలో విహరింపజేశారు. అనంతరం జరిగిన సంస్థ రజతోత్సవ సంబరాల సభాకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షురాలు శ్రీదేవి, గౌరవ అతిథులుగా ప్రముఖ సినీనటి సబిత, నాట్యగురు వు పసుమర్తి వెంకటేశ్వరశర్మ, బాలాత్రిపుర సుందరి, ఎం.కామేశ్వరి, భాగవతుల సేతురాం, వనజా ఉదయ్, కృష్ణకుమారి, సంధ్య, కె.మహిపాల్‌రెడ్డి, కొండవీటి జయప్రసాద్ తదితరులు పాల్గొని, గోదాకళ్యాణం నృత్యరూపకంలో, కూచిపూడి నృత్యప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులకు జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం గురువు రమణీసిద్దిని ఆమె శిష్యులు, అతిథులుగా ఘనంగా సత్కరించి గత 25ఏళ్లుగా శ్రీరాధికా సంగీత అకాడమీ ద్వారా వందలాదిమంది విద్యార్థులను గొప్ప శాస్త్రీయ నృత్యకళాకారులుగా తీర్చిదిద్దినందుకు ఎంతగానో అభినందించారు.

## తెలుగు భాషకు, కవిత్వానికి నిలువెత్తు సంతకం సినారె

### - శాసనసభ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి

**చిక్కడపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** తెలుగు సాహితీలోకంలో ఎనలేని సేవలు చేసి తెలుగు భాషకు, కవిత్వానికి నిలువెత్తు సంతకంగా నిలిచిన సాహితీ శిఖరం డాక్టర్ సి.నారాయణరెడ్డి అని తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు.శనివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కళానిలయం ఆధ్వర్యంలో డాక్టర్ సి.నారాయణరెడ్డి-కళానిలయం జీవన సాఫల్య పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత పుష్పలత, సురేందర్ ఆధ్వర్యంలో జరిగింది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధుసూదనాచారి కేంద్ర సంగీత నాటక అకాడమి సభ్యురాలు, నాట్యగురువు డాక్టర్ ఎస్పీ.భారతి, గజల్ గాయనీ డాక్టర్ విజయలక్ష్మి పండిట్, యువ తెలుగు భాషోద్యమకారుడు సున్నపురాళ్ళ షణ్ముఖులకు అందించి గౌరవించారు. పురస్కారాలను అందించిన అనంతరం మధుసూదనాచారి మాట్లాడుతూ సినారె కవితగా, సినీ గేయరచయితగా, సాహితీవేత్తగా, పరిపాలనదక్షుడిగా దేనకదే రికార్డుగా సేవలందించారన్నారు. విశ్వంభర కావ్యంతో సినారె విశ్వకవిగా ప్రసిద్ధిచెందారన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త డాక్టర్‌లింగారెడ్డి బహుదూర్, సామాజికవేత్త బద్రినాథ్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సిద్ధాంతాలు రాష్ట్ర సాధనకు సోపానాలు

**రవీంద్రభారతి :** జయశంకర్ సిద్ధాంతాలు, కెసిఆర్ ఉద్యమం రెండూ కలిపితే తెలంగాణ రాష్ట్ర సాధనకు సోపానాలని బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. రాష్ట్రసాధనే లక్ష్యంగా జీవితాంతం కృషిచేసిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరు గౌరీశంకర్ పేర్కొన్నారు. ఉద్యమనేతగా కెసిఆర్ రాజనీతిజ్ఞత, జయశంకర్ సాధికారతతో అవలంబించి న పద్ధతులు రాష్ట్రసాధనకు మార్గం సుగమం చేసిందన్నారు. భాషా సాంస్కృతికశాఖ, సాహిత్య అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిరాడంబరంగా జయశంకర్ జయంతి గౌరీశంకర్ అధ్యక్షతన నిర్వహించారు. డా. వకుళాభరణం, మామిడి హరికృష్ణ, దీపికారెడ్డి, సిహెచ్. ఉపేంద్ర, కె.కిషోర్‌గౌడ్‌లు జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ జయశంకర్ సేవలు అనిర్వచనీయమని, ఆయన చూపిన మార్గం, ఉద్యమం రాష్ట్రసాకారానికి బలీయమైన పునాదులు వేశాయన్నారు. గౌరీశంకర్ జయశంకర్ సార్‌ది చరిత్రలో చెరగని స్థానమని, అతివాదంతో కాకుండా మితవాదంతో జీవితాన్ని జయించినవాడని పేర్కొన్నారు. దీపికారెడ్డి జయశంకర్‌తో తమ కుటుంబానికున్న అనుభూతులను పంచుకొంటూ ఆయన ఎప్పటికీ ఆదర్శప్రాయుడేనని కొనియాడారు.


గాదె ఇన్నయ్యకు ప్రొఫెసర్ జయశంకర్ స్మారక పురస్కారాన్ని అందించిన దృశ్యం

## ప్రొఫెసర్ జయశంకర్ స్మారక పురస్కారం గాదె ఇన్నయ్యకు ప్రదానం

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర వ్యాప్తిని విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ స్మారక పురస్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అందించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రస్తుతం దాశరథి, కాళోజీ పేర్లతో పురస్కారాలను అందిస్తున్నట్లుగా జయశంకర్ పురస్కారాన్ని ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ స్మారక పురస్కారాన్ని తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నయ్యకు శనివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అందించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టులు పాశం యాదగిరి, దేవరకొండ కాళిదాస్, వరంగల్ మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు పురస్కారాన్ని గాదె ఇన్నయ్యకు అందించి ప్రసంగించారు. తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గాజోజు నాగభూషణం మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ చరిత్రను కనుమరుగు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, 1200 మంది ప్రాణత్యాగాలు చేసిన ఉద్యమకారుల చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు.

## 23, 24 తేదీలలో సిపిఐ హైదరాబాద్ జిల్లా మహాసభలు

**సైఫాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** పేద, అట్టడుగు వర్గాల ప్రజల కోసం ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఇ.టి. నర్సింహ్మా స్పష్టం చేశారు. ఈ నెల 23, 24 తేదీలలో రామ్‌కోటిలోని షాలీమార్ ఫంక్షన్‌హాల్‌లో సిపిఐ హైదరాబాద్ జిల్లా 23వ మహాసభలు జరుగుతాయని చెప్పారు. 23వ తేదీ ఉదయం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ నుంచి షాలీమార్ ఫంక్షన్ హాల్ వరకు 'రెడ్ షర్ట్'లతో వాలంటీర్లు భారీగా ప్రదర్శన నిర్వహిస్తారని అనంతరం బహిరంగ సభ జరుగుతుందన్నారు. శనివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇ.టి.నర్సింహ్మా మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను అవిష్కరించి మాట్లాడారు. ఈ మహాసభలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి ప్రారంభిస్తారని చెప్పారు. రెండు రోజులపాటు జరిగే ఈ మహాసభలలో పార్టీ పనితీరు, గత ఉద్యమాలపై సమీక్షా, భవిష్యత్తు పోరాట కార్యక్రమాలపై నిర్ణయాలు, ప్రజా సమస్యలపై చర్చలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎస్.ఛాయాదేవి, జి.చంద్రమోహన్ గౌడ్, కమతం యాదగిరి, స్టాలిన్, నెర్లకంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదిని హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**అఫ్జల్‌గంజ్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో న్యాయవాదిమల్లారెడ్డి దారుణ హత్యకు పాల్పడిన నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని తెలంగాణ బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఎ. నర్సింహ్మారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు సమావేశంలో న్యాయవాది మల్లారెడ్డిని హత్య చేసిన నిందితులను పోలీసులు కాలయాపన చేయకుండా వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ న్యాయవాదుల రక్షణ కోసం అడ్వోకేట్స్ ప్రొటెక్షన్‌ను తీసుకురావాలని డిమాండ్ చేశారు. న్యాయం కోసం పోరాడే న్యాయవాదులను దుండగులు హత్య చేయడం భాధాకరమన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివి


ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు


జయశంకర్ చిత్రపటం నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా, మహేష్‌యాదవ్


జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న లక్ష్మీప్రసన్న


జయశంకర్‌కు నివాలళుర్పిస్తున్న కార్పొరేటర్లు, నాయకులు


జయశంకర్ జయంతిని నిర్వహిస్తున్న కార్పొరేటర్ బిక్షపతిచారి


జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న వాసుదేవరెడ్డి తదితరులు


తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ గీత తదితరులు


జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న శ్యాం తదితరులు


జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**ఉప్పల్, సరూర్‌నగర్, మలక్‌పేట, హయత్‌నగర్, వనస్థలిపురం, ఎల్.బి.నగర్, నేరెడ్‌మెట్, ఆగస్టు 6 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన ప్రొ.జయశంకర్ సేవలు అభినందనీయమని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం చిలుకానగర్ వార్డు కార్యాలయంలో ప్రొ.జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం ప్రొ.జయశంకర్ తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. ఆయన ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, జగన్, రాంరెడ్డి, మాస శేఖర్, బింగి శ్రీనివాస్, రామానుజం, నారాయణరెడ్డి, శ్రీనునాయక్, పుష్పరాజ్, బాలు, కనకతార తదితరులు పాల్గొన్నారు.

**హయత్‌నగర్‌లో....** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ కృషి ఎనలేనిదని హయత్‌నగర్, మన్సూరాబాద్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ సామతిరుమల్‌రెడ్డి, తెదేపా నాయకులు సింగిరెడ్డి మురళీధర్‌రెడ్డి అన్నారు. జయశంకర్ జయంతిని పురస్కరించుకుని హయత్‌నగర్‌లో వారు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్ సాగర్, పారందమహేష్, ఉగాది ఎల్లప్ప, గోవిందచారి, పాండాల శ్రీధర్ పాల్గొన్నారు.

**పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కార్యాలయంలో...** కమిషనర్ రామాంజులరెడ్డి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజేందర్, పరశురాం, రోహిణి, మేనేజరు కిరణ్‌కుమార్, శానిటరీ అధికారి అశోక్ పాల్గొన్నారు.

**కార్పొరేటర్ బిక్షపతి ఆధ్వర్యంలో...** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సిద్ధాంతకర్తగా పని చేసి తన జీవితాన్ని అంకితం చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ ఆత్మ క్షోభించే విధంగా నేటి టిఆర్ఎస్ పాలన ఉందని మీర్‌పేట్ కార్పొరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతిచారి ఆరోపించారు. డివిజన్‌లోని సిర్లాహిల్స్‌లోనున్న బిజెపి కార్యాలయంలో కార్పొరేటర్ ఆధ్వర్యంలో జయశంకర్‌సార్ 88వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణను సిఎం కెసిఆర్ కుటుంబం దోచుకుంటున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎం.భీమ్‌రాజ్, శివకుమారచారి, భాస్కర్‌చారి, సత్తయ్య, నాగేశ్, రాజు, అశోక్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

**తోట మహేష్‌యాదవ్ ఆధ్వర్యంలో...** చైతన్యపురి డివిజన్ తెరాస అధ్యక్షులు తోట మహేష్‌యాదవ్ ఆధ్వర్యంలో కొత్తపల్లి జయశంకర్ సర్ జయంతి నిర్వహించారు. చైతన్యపురి డివిజన్ బాబుకాంప్లెక్స్ దగ్గర నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కోతి నర్సిరెడ్డి, అమిరెడ్డి భూపేష్‌రెడ్డి, బొగ్గారపు శరత్‌చంద్ర, చంద్రశేఖర్‌రెడ్డి, యాదగిరిముదిరాజ్, పాశం శ్రీకాంత్, ప్రవీణ్‌చారి తదితరులు పాల్గొన్నారు.

**వనస్థలిపురంలో...** ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా వనస్థలిపురం హుడా కమ్యూనిటీ హాల్ సమీపంలోని జిహెచ్ఎంసి పార్కులో ఆయన విగ్రహానికి ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్‌గౌడ్, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, వనస్థలిపురం, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు చింతల రవికుమార్, బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ టిడిపి అధ్యక్షుడు గద్దె విజయ్‌నేత తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ ఏర్పాటుకు జయశంకర్‌సార్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార యక్రమంలో నాయకులు లగ్గోని శ్రీధర్‌గౌడ్, వేముల య్యగౌడ్, సంజయ్‌కుమార్, మధుగౌడ్, ఆనంద్‌రాజ్, గణేష్, అశోక్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**ఓల్డ్ మలక్‌పేటలో...** ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ సర్ ఫౌండేషన్ అధ్యక్షుడు తోట శ్యాం ఆధ్వర్యంలో ఓల్డ్ మలక్‌పేటలోని జయశంకర్‌సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాలులర్పించారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు జగన్, సభ్యులు కుకుట్లపల్లి రవి, నాగరాజు, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు కామేష్, రాముయాదవ్, యాదగిరి, బాబు సుదర్శన్, నక్క అమరేందర్‌గౌడ్, నర్సింగ్, టిన్ను సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**మలక్‌పేట నల్గొండ చౌరస్తాలో...** వికలాంగుల సంక్షేమ భవన్‌లో రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ కె.వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో జయశంకర్ సర్ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడికొండ శ్రీను, ఆశడపు మధు, పగడాల రాము, రాజేష్, వికలాంగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో...** జయశంకర్ సర్ జయంతిని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో మూసారాంబాగ్‌లోని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగి కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ ముఖ్య అతిథిగా విచ్చేసి జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి, శ్రీనివాసాచారి, అంబాద్రి, ఎ.శ్రీధర్, నాయకులు ఎ.శ్రీనివాస్, వెంకటేశం, వేణుగోపాల్, కె.సైదులు తదితరులు పాల్గొన్నారు.

**ఓల్డ్ నేరెడ్‌మెట్‌లో...** ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ఓల్డ్ నేరెడ్‌మెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనమంత్‌రావు పాల్గొని జయశంకర్ చిట్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలక పాత్ర పోషించి యువ నాయకులను ప్రోత్సహించి తెలంగాణను సాధించే ప్రక్రియలో ఆయన ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బద్దం పరుశరామ్ రెడ్డి, పిట్ల శ్రీనివాస్, జిఎన్‌వి సతీష్ కుమార్, పీఎస్ శ్రీనివాస్, గణేష్, గంగాధరి క్రిష్ణ, మోహన్ రెడ్డి, సంతోష్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

**ఉప్పల్, ఆగస్టు 6 ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి నిరు పేదలకు ఒక వరంలాంటిదని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఉప్పల్ సర్కిల్‌కు చెందిన పలువురు లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఉప్పల్ సర్కిల్‌లో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు..!

**ఉప్పల్, ఆగస్టు 6 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలో కరోనా కేసులు నమోదవుతున్నాయి. గత కొద్ది రోజులుగా తగ్గుముఖం పట్టిన కరోనా మహమ్మారి తిరిగి తీవ్ర రూపం దాల్చుతుంది. ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం 108 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా, ఒకరికి పాజిటివ్‌గా నిర్ధారించినట్లు ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. సౌందర్యలత,గొంగడయ్య తెలిపారు. రామంతాపూర్ వెంకట్ రెడ్డినగర్‌లోని ఆరోగ్య కేంద్రంలో శనివారం 42 మందికి పరీక్షలు చేయగా, వీరిలో ముగ్గురికి పాజిటివ్‌గా నిర్ధారించినట్లు ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా.రవీనా, నరసింహ తెలిపారు. ప్రజలు కరోనా నిబంధనలు పాటించాలని సూచించారు.

## విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి


సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర అవినీతి నిరోధకశాఖ డైరెక్టర్ అంజనీకుమార్, ఎమ్మెల్యే బేతి తదితరులు

**ఉప్పల్, ఆగస్టు 6 ప్రభాతవార్త :** విద్యార్థులు చిన్నతనంనుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని రాష్ట్ర అవినీతి నిరోధకశాఖ డైరెక్టర్ జనరల్ అంజనీకుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం రామంతాపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థి నాయకుల నియామక వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంజనీకుమార్‌తోపాటు, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, హైదరాబాద్ పబ్లిక్‌స్కూల్ అధ్యక్షుడు ఎ.శ్యామ్ మోహన్, ఉపాధ్యక్షుడు గుస్తీజెనోరియా, డైరెక్టర్ ఫయాజ్ ఖాన్, సొసైటి సభ్యులు వేణు, వినోద్,పాఠశాల ప్రిన్సిపల్ డా.సల్లారం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజనీకుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు, ఇతర రంగాల్లో కూడా తమ ప్రతిభా చాటాలని సూచించారు. విద్యార్థి నాయకుడు కార్తీక్‌రెడ్డి, శివానీ కేతావత్ బృందానికి నాయకత్వం వహించారు. ప్రిన్సిపల్ డా.సల్లారం నరసింహారెడ్డి పాఠశాల నివేదిక చదివి వినిపించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

## విచారణ పేరిట డబల్‌బెడ్ రూమ్ కాలయాపన : కార్పొరేటర్ శ్రీవాణి


హరికృష్ణయ్యకు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

**ఎల్.బి.నగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** డబల్‌బెడ్‌రూమ్ లబ్ధిదారుల ఎంపిక విషయంలో విచారణ పేరిట ప్రభుత్వం కాలయాపన చేస్తూ ఉందని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన వారికి వెంటనే డబల్‌బెడ్‌రూమ్ ఇళ్లను ఇవ్వాలని శనివారం సరూర్‌నగర్‌ఉపకమిషనర్ హరికృష్ణయ్య, సరూర్‌నగర్ తహసిల్దార్ జయశ్రీ, హౌసింగ్‌బోర్డ్ జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డిలకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విచారణ కేవలం సాకు మాత్రమే అన్నారు. డబల్‌బెడ్‌రూమ్‌లో ఇస్తామని ప్రభుత్వం లబ్ధిదారులతో చెలగాటం ఆడుతోందన్నారు. విచారణ పేరిట లబ్ధిదారుల పేర్లు తొలగించేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి డబల్‌బెడ్‌రూమ్ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.

## బోనాల పండుగ సందర్భంగా శుభ్రతను పాటించాలి : పవన్

**ఎల్.బి.నగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** కొత్తపేట డివిజన్‌లో ఆదివారం జరగనున్న బోనాల ఉత్సవాల సందర్భంగా అమ్మవారి దేవాలయాల ప్రాంగణాల్లో శుభ్రం చేయాలని కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ జిహెచ్ఎంసి అధికారులకు విజ్ఞప్తి చేశారు. డివిజన్‌లోని వివిధ కాలనీల్లో నిర్వహించే బోనాల పండుగకు ప్రజలు భారీ ఎత్తున దేవాలయాలకు తరలి వస్తారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వ్యర్థ పదార్థాలను చెత్త చేదరాలను తీసి శుభ్రపరిచి శానిటైజేషన్ చేయాలని కార్పొరేటర్ శనివారం ఆలయాలను సందర్శించి దేవాలయాల ప్రాంగణాలను డిఈ నీలిమ, సూపర్వైజర్లకు చూపించారు.

## శ్రీసాయినగర్‌లో నేటి నుండి యోగా శిక్షణ శిబిరం

**నేరెడ్‌మెట్, ఆగస్టు 6 ప్రభాతవార్త :** వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీసాయినగర్‌లో నేటినుండి యోగా శిక్షణ శిబిరం నిర్వహించడంజరుగుతుందని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకన్నగౌడ్ పేర్కొన్నారు. ప్రముఖ యోగా గురువు హరినాథ్‌రావు ఆధ్వర్యంలో యోగా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీ సాయినగర సంక్షేమ సంఘ భవనంలో ఉదయం 5:30గంటల నుండి 7 గంటల వరకు యోగాపై తరగతులు ఉంటాయన్నారు. యోగా చేస్తే ఎటువంటి రోగాలు దరిచేరవన్నారు. ప్రతి ఒక్కరు యోగా చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు.

## బూస్టర్ డోస్ వ్యాక్సినేషన్ సెంటర్ ప్రారంభం : ఎమ్మెల్యే మైనంపల్లి


బూస్టర్ డోస్ వ్యాక్సినేషన్ సెంటర్‌లో ఎమ్మెల్యే మైనంపల్లి

**నేరెడ్‌మెట్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని 140 డివిజన్‌లో శనివారం కోవిడ్ బూస్టర్ డోస్ వ్యాక్సినేషన్ సెంటర్‌ను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు సంబంధిత అధికారులు, నాయకులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్‌ను పూర్తి స్థాయిలో రూపుమాపేందుకు యుద్ధ ప్రాతిపదికన సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కపూర్,డాక్టర్ రాధా, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, నాయకులు సత్యనారాయణరెడ్డి, ప్రసాద్, జిఎన్‌వి సతీష్ కుమార్, రాముయాదవ్, పిట్ల శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, సంతోష్, సూరి, రాందాస్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**బస్సుల్లో ప్రయాణించండి: ఎమ్మెల్యే...** సురక్షిత ప్రయాణం ఆర్టీసి బస్సుల ద్వారానే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మైనంపల్లి పేర్కొ న్నారు. శనివారం ఓల్డ్ నేరెడ్‌మెట్ నుండి కృపా కాంప్లెక్స్‌వరకు ఆయన బస్సులో ప్రయాణించారు. అనంతరం మాట్లాడుతూ రోడ్డు ప్రయాణంలో ఆర్టీసి బస్సు ప్రయాణం ఎంతో మేలని తెలిపారు.

## లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం : డీసీపీ రక్షితమూర్తి


రాచకొండ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లోకధార

**కుషాయిగూడ ఆగస్టు 6 ప్రభాతవార్త :** లోక్ అదాలత్ ద్వారా అనేక కేసులు పరిష్కారం అవుతాయని మల్కాజ్‌గిరి డిసిపి రక్షితమూర్తి పేర్కొన్నారు. మల్కాజిగిరి కోర్టు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ ఫ్రీ లోకధార కార్యక్రమాన్ని కాప్రా ఎర్ర లలిత గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కుషాయిగూడ, కీసర, నేరేడ్‌మెట్, మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ల పరిధిలో 13,742 కేసులను ఈ అదాలత్ ద్వారా పరిష్కరించారు. లాక్ డౌన్ సమయంలో పెట్టిన పెట్టి కేసులను మల్కాజిగిరి జడ్జి ప్రభాకర్ పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఏసీబీ రష్మీ పెరుమాళ్, కుషాయిగూడ, కీసర ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, రఘువీర్‌రెడ్డి, సబ్‌ఇన్‌స్పెక్టర్లు జగన్‌రెడ్డి, ఉపేందర్‌యాదవ్, సాయికుమార్, షఫీ, రాజు, భద్రయ్య, వేణుమాధవ్ పాల్గొన్నారు.

## మ్యాన్ హోల్‌కు మరమ్మతులు



మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

**ఎల్.బి.నగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** ఎట్టకేలకు అధికారులు స్పందించి మ్యాన్ హోల్‌కు మరమ్మతులు చేపట్టారు. ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోల్‌కు వెంటనే మరమ్మతులుచేపట్టాలని గడ్డిఅన్నారం డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ సభ్యుడు లంక లక్ష్మీనారాయణ డిమాండ్ మేరకు శనివారం వార్తలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టారు. నెలరోజులనుంచి న్యూ గడ్డిఅన్నారం కాలనీ సంక్షేమ సంఘంభవనం వద్ద మ్యాన్‌హోల్ పైకప్పు పగిలిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుకున్నారని, కార్పొరేటర్, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందించలేదు. ఎట్టకేలకు వార్త కథనంతో అధికారులు మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించారు.

## టీచర్స్ కాలనీ ఫేజ్1 లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన : ఎమ్మెల్యే


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**వనస్థలిపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త:** రాబోయే తరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికబద్ధంగా నియోజకవర్గంలో అభివృద్ధిపనులను చేపట్టడంజరుగుతుందని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీలో ఫేజ్-1 సౌత్ పార్టులో నూతనంగా నిర్మించనున్న డ్రైనేజీ పైప్‌లైన్ల నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే సం క్షేమ సంఘం నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను హుడా ఛైర్మన్‌గా ఉన్న సమయంలో అప్పటి సిఎం వైఎస్సార్‌తో సంప్రదించి రిజిస్ట్రేషన్ల సమస్యలను పూర్తి చేయడంతో కాలనీలో అభివృద్ధి జరిగిందన్నారు. కాలనీలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, కాలనీ పార్కు అభివృద్ధితోపాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, నాయకులు జిట్టా రాజశేఖర్‌రెడ్డి, గజ్జెల మధుసూదన్‌రెడ్డి, సామ బుచ్చిరెడ్డి,అనిల్‌చౌదరి, గంగం శివశంకర్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే బేతి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బేతి తదితరులు

**తార్నాక,ఆగస్టు 6 ప్రభాతవార్త:** నాచారంలో ఓల్డ్ విలేజ్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి హామినిచ్చారు. ఈ సందర్భంగా నాచారం ఓల్డ్ విలేజ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన శ్రీ వెంకటేశ్వర భక్తి సమాజం భవనాన్ని కార్పొరేటర్ సాయిజన్ శాంతిశేఖర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ సంఘంప్రతినిధులు అభివృద్ధిపరుచుకునేందుకు కృషి చేయాలని సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో డిజిఎం సతీష్, డిఈ రూప, మేనేజర్ జాన్ షరీఫ్, టిఎస్‌సిపిఎ అధ్యక్షులు కె. శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఎంవి. రామచంద్ర మూర్తి, అసోషియేషన్ అధ్యక్షులు ఎంవి. ప్రేమ్‌కుమార్, ఉపాధ్యక్షులు వి. కిష్టయ్య, డైరెక్టర్, ఎ.పాండురంగం, ప్రధాన కార్యదర్శి సాయిబాబాతో పాటు పలువురు పాల్గొన్నారు.

## చేనేత జాతీయ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న బొమ్మ రఘురాంనేత

**వనస్థలిపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త:** స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఆజాదీకి అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్న నేపథ్యంలో ఆదివారం హయత్‌నగర్ నాగిరెడ్డి గార్డెన్స్‌లో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా చేనేత విభాగం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు అర్బన్ చేనేత విభాగం కన్వీనర్ బొమ్మ రఘురాంనేత తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, నాయకులు వివేక్ వెంకటస్వామి, సామ రంగారెడ్డి, పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం గోవర్ధన్ తదితరులు హాజరవుతారని తెలిపారు. చేనేత బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యాదగిరినేత, సురేష్‌కుమార్, సంధ్యారాణి, శ్రీకాంత్ నేత తదితరులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి పోరెడ్డి విరాళం

**సరూర్‌నగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని మీర్‌పేట్ పాత గ్రామంలో పునర్నిర్మాణం జరుగుతున్న పురాతన పోచమ్మ ఆలయ అభివృద్ధికి జిల్లెలగూడకు చెందిన మాజీ ఎంపిటిసి పోరెడ్డి భాస్కర్‌రెడ్డి రూ.51 వేలను విరాళంగా ఇచ్చారు.గతంలో జిల్లెలగూడ ఉమ్మడి గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు అందులో అనుబంధ గ్రామంగా ఉండే మీర్‌పేట్‌లో గ్రామ దేవతలైన నల్ల పోచమ్మ, ఎర్ర పోచమ్మ ఆలయాలను ప్రస్తుతం దాతల సహకారంతో పునర్నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి తన వంతు సాయంగా రూ.51 వేల చెక్కును శనివారం ఆలయ నిర్మాణ బాధ్యతలు చూస్తున్న స్థానిక కార్పొరేటర్లు కీసర గోవర్ధన్‌రెడ్డి, తీగల మాధవి సాయినాథ్‌రెడ్డి, కీసర హరినాథ్ రెడ్డిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె జంగయ్య గౌడ్, పసునూరి బిక్షపతిచారి తదితరులు పాల్గొన్నారు.

## సుష్మాస్వరాజ్‌ను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి


సుష్మాస్మరాజ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**హయత్‌నగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** దేశరాజకీయ చరిత్రలో కలకంలేని నాయకురాలిగా సుష్మాస్మరాజ్ పేరుగాంచారని హయత్‌నగర్, మన్సూరాబాద్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. సుష్మాస్మరాజ్ వర్ధంతిని పురస్కరించుకుని హయత్‌నగర్‌లో వారు ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సుష్మాస్వరాజ్ పాత్ర ఎంతో ఉందన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణపై గళాన్ని వినిపించి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిందన్నారు. మహిళలు ఆమె తెగువ, రాజకీయ చతురతను ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారి భాస్కర్, ఉగాదిఎల్లప్ప, పాండాల శ్రీధర్, మహేష్, కొండల్‌రెడ్డి, యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.

## తల్లి పాలే బిడ్డకు అత్యంత శ్రేష్టమైనవి : కార్పొరేటర్ స్వప్న


తల్లి పాల ప్రాముఖ్యతను వివరిస్తున్న కార్పొరేటర్ స్వప్న

**సరూర్‌నగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** తల్లిపాలే బిడ్డకు అత్యంత శ్రేష్టమైనవని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ కారొ ్పరేటర్ భీమిడి స్వప్న జంగారెడ్డి అన్నారు. బడంగ్‌పేట్ సుబ్రమణ్యనగర్ కాలనీలోనున్న అంగన్‌వాడి కేంద్రం-1లో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ తల్లి పాల ఆవశ్యకత గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పుట్టిన పిల్లల నుండి ఆరు నెలల వయస్సు వరకు ఉండే పిల్లలకు తల్లి పాలను మించిన బలవర్ధకమైన ఆహారం మరేదీ అవసరం లేదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ పిహెచ్‌సి పబ్లిక్ హెల్త్ నర్సు పద్మశ్రీ, బడంగ్‌పేట్ ఎంపిహెచ్ఎ పర్వీన్ బేగం, పద్మ, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో కొత్త పైప్‌లైన్ల నిర్మాణం : కార్పొరేటర్ శ్రీవాణి


సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

**రామంతాపూర్, ఆగస్టు 6 ప్రభాతవార్త :** రామంతాపూర్ డివిజన్ పరిధిలోని పాత రామంతాపూర్, ఎండోమెంట్‌కాలనీలో పురాతన పైప్‌లైన్లు తొలగించి కొత్త పైప్‌లైన్లు వేస్తున్నామని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ పేర్కొన్నారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో స్థానిక నేతలు, అధికారులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పురాతన పైప్‌లైన్ల కారణంగా ఇబ్బందులు వస్తున్నాయని, అన్ని ప్రాంతాల్లో కొత్త పైప్‌లైన్లు వేస్తామని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, రేవు నరసింహ, సంకూరి కుమారస్వామి, దయానందరెడ్డి, కాలనీసంఘం నేతలు డాన్ బిక్షపతి, జంగయ్య, అనిల్, బాబురావు, బి.నరసింహ, బిక్షపతి, ఎం.సత్యనారాయణ, ఆగమయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు లక్ష్మీనగర్‌లో ఉచిత కంటి పరీక్షలు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** సరూర్‌నగర్ డివిజన్ లక్ష్మీనగర్‌కాలనీలో ఆదివారం ఉచిత కంటిపరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు కాలనీ సంక్షేమసంఘం ప్రధానకార్యదర్శి మందుల శ్రీధర్‌రాజ్ తెలిపారు.ఆదివారం ఉ.9గంటలనుంచి మధ్యాహ్నం 3గంటలవరకు సంక్షేమ సంఘం భవనంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ శిబిరంలో ఆటో రిస్ట్రక్షన్, సబ్జెక్టివ్ రిస్ట్రక్షన్, కంటి జబ్బులకు సంబంధించి సలహాలు ఇస్తారని, ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మేరు కులస్తుల వసతి గృహ నిర్మాణానికి సహకరించండి


మంత్రి గంగుల కమలాకర్‌ను కలిసిన దృశ్యం..

**కుషాయిగూడ ఆగస్టు 6 ప్రభాతవార్త :** మేరు కులస్తుల విద్యార్థుల కోసం మంజూరైన వసతి గృహ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని తెలంగాణ మీరు సంఘాల ఐక్యవేదిక జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ రాము,కో కన్వీనర్ రుద్రంగి కరుణాకర్ డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లాకు చెందిన మేరు కులస్తుల నిరుపేద విద్యార్థుల సంక్షేమం కోసం 2018లో కేటాయించిన స్థలంలో వసతి భవన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలనీ తెలంగాణ రాష్ట్ర మేరు కుల సంఘాల రిజిస్ట్రేషన్ ఐక్యవేదిక జెఎసిఆధ్వర్యంలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే జిల్లా కలెక్టర్‌కు ఫోన్‌చేసి ఈ విషయమై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మంతాపురం శ్రవణ్‌కుమార్, శివకుమార్, రామగిరి కిషన్ తదితరులు పాల్గొన్నారు.